# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
7 ఫిబ్రవరి
2026


# ప్రచారంలో ప్రభంజనం సృష్టిస్తున్న ప్రణవ్..

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి...**
**ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం...**
**టిఆర్ఎస్ బిజెపి లకు ఓటు వేస్తే ఆరి గోస పడతాము**
**జన సంద్రమైన జమ్మికుంట**







**జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం) :** జమ్మికుంట మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు స్వర్ణలత శ్రీపతి నరేష్ గౌడ్ మొలుగురి సదయ్య పాతకాల అనిల్ సుంకరి రమేష్ పొన్నగంటి మధు లతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ, బిజెపి టిఆర్ఎస్ లను నమ్మి ఓటు వేస్తే ఆరిగోస పడతామని మున్సిపాలి అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపు**

మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లతోపాటు ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ప్రతివాడకు అందించేలా చర్యలు తీసుకుంటానని ప్రణవ్ తెలిపారు.

**ఆలోచించి ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయండి**

ఎన్నికల సమయంలో ఎవరెవరో వస్తారని జమ్మికుంట పట్టణ ప్రజలు చైతన్యవంతులని ఆలోచించి అర్హులైన అభ్యర్థిని చూసి ఎన్నుకోవాలని ప్రణవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిజాయితీగల అభ్యర్థులను ఎన్నికల బరిలో నిలబెట్టిందని పట్టణ ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని సూచించారు. అభివృద్ధి విషయంలో నేను అండగా ఉంటానని నిధులు తీసుకొచ్చే బాధ్యత నేను చూసుకుంటానని మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని కోరారు.

**అభివృద్ధి చేస్తాం ఆదరించండి అభ్యర్థులు**

ప్రచారంలో భాగంగా ప్రణవ్ బాబు వార్డు అభ్యర్థులతో నేరుగా ప్రజలతో మాట్లాడిస్తూ తన ప్రచారాన్ని కొనసాగించారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభ్యర్థుల చేతనే మాట్లాడిస్తూ ప్రజలకు అండగా ఉండాలని ఇచ్చిన హామీలు నెరవేరుస్తూ స్వచ్ఛమైన పాలన అందించాలని అభ్యర్థులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను అండగా ఉంటానని ప్రణవ్ తెలిపారు.

## ప్రజా పరిపాలనలు అస్తవ్యస్తంగా
# మారుస్తున్న అధికారులు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి6 (నినాదం) :** ప్రజా పరిపాలనలు అస్తవ్యక్తంగా మారుస్తున్న అధికారులు సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగరావు అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ మండల సిపిఐ ఏ ఆర్ దేవరాజ్ భవన్ కార్యాలయంలో ఎర్రబొడా శాఖకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జిల్లా మాజీ కార్యదర్శి రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పుస్తకాలు నర్సింగ్ రావు హాజరై మాట్లాడుతూ జిహెచ్ఎంసి హైదరాబాద్ కమిషనర్ అధికారికంగా ఆదేశాలను విడుదల చేశారు జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయాన్ని రాజేంద్రనగర్ లో ఉండాలని అధికారిక ఆదేశాలను బేఖతర్ చేస్తూ కార్యాలయాన్ని కిస్మత్ పూర్ లో విధులు నిర్వహించున్నారు. అధికారులు తక్షణమే యధావిధిగా రాజేంద్రనగర్ లోని కార్యాలయంలో జోనల్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని గతంలో రాజేంద్రనగర్ ఉన్నటువంటి కార్యాలయాన్ని కిస్మత్ పూర్ కు మార్చడం వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ కార్యాలయం యధావిధిగా రాజేంద్రనగర్ లోనే కొనసాగించే విధంగా జిహెచ్ఎంసి హైదరాబాద్ కమిషనర్ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యాలయం కార్యదర్శి జి సత్యం రామచందర్, కే వాణి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాప్రాల్‌లో 44వ ఆరాధన యాదే పాజిల్





**అల్వాల్, ఫిబ్రవరి6 (నినాదం):** యాప్రాల్ లోని సద్గురు కాజా మహమ్మద్ పాజిల్ ప్రభు చిస్తియా ఆశ్రమంలో నేటి నుండి 44వ ఆరాధన యాదే పాజిల్ (ఉర్సు) ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహ కులు తెలిపారు. శుక్రవారం అల్వాల్ మండల పరిధి యాప్రాల్ లో వారు మీడియాకు వెల్లడిం చారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం గంధం ఊరేగింపు యాప్రాల్ నుండి సాయంత్రం బయలుదేరి తిరిగి గురుగుట్ట ఆశ్రమం చేరునని వారు పేర్కొన్నారు. ఉదయం చద్దర్ సమర్పణ, గంధం, పూల అలంకరణ జరుగుతుందని, రెండవ రోజు ఆదివారం ఉదయం వేదాంత హారతి, ఖవాలీ, భజన జరుగుతుందని వివరించారు. తదుపరి పూల సమర్పణ, ప్రార్థన జరుగునని, అనంతరం భక్తులు గురువుగారి ఆశీస్సులు, ప్రసాదం తీసుకొని వెళ్ళగలరని సూచించారు.

# ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకం

**మోదీ అమలు చేస్తున్న సంక్షేమ,**
**అభివృద్ధి పథకాలన్నింటికీ ముస్లింలు లబ్దిదారులే**
**మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే**
**ఢిల్లీ నుండి అధిక నిధులు తీసుకొస్తా**
**కోడూరి రవి నాకు ఆప్తుడు.ఆయన**
**కొడుకును ఆశీర్వదించండి**
**కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, ఫిబ్రవరి 6 (నినాదం) :** తాను ముస్లింలకు వ్యతిరేకం కానే కాదని, ముస్లింలను వెనుకబాటుకు గురిచేస్తున్న ఎంఐఎం పార్టీకి మాత్రమే వ్యతిరేకినని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రోజున 37వార్డ్ కార్నర్ మీటింగ్ లో మంత్రి మాట్లాడుతూ, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నింటిలోనూ ముస్లింలు లబ్దిదారులుగా ఉన్నారని చెప్పారు. కావాలని ఎంఐఎం, కాంగ్రెస్ వంటి పార్టీలు రాజకీయ లబ్ది కోసం ముస్లింలను రెచ్చగొడుతూ వెనకబాటుకు గురిచేస్తున్నాయని మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ లోని పాతబజార్, కాపువాడ ఏరియాల్లో 55, 37 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు గుగ్గిళ్లపు మంజుల రమేశ్, గూడూరి ఏపీపీ చంద్ర లను గెలిపించాలని అభ్యర్థిస్తూ బండి సంజయ్ కుమార్ అభ్యర్థించారు. ఈ సందర్భంగా అక్కడికి వేలాదిగా తరలివచ్చిన ప్రలను చూడగానే.బండి సంజయ్ తాను చిన్నప్పుడే పాతబజార్, కాపువాడలోనే పుట్టి పెరిగానంటూ తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.నా చిన్నప్పుడు ఈ గల్లీగల్లీలో తిరిగి టైర్ ఆట ఆడేటోడిని. అద్దెకు సైకిల్ తీసుకుని తొక్కేటోడిని. ఇక్కడున్న కోడూరి రవి అన్న నాకు ఆప్తుడు. గుగ్గిళ్ల రమేశ్ సంగతి మీకు తెలిసిందే అని వ్యాఖ్యానించారు. అక్కడున్న ముస్లింలను ఉద్దేశించి నేను, బీజేపీ ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం కాదు. కానీ ముస్లింలను భయపెట్టి వాళ్ళను కంట్రోల్లో పెట్టుకునే ఎంఐఎంను మాత్రం వ్యతిరేకిస్తా. ముస్లింలలో కూడా చాలా పేద వాళ్ళు ఉన్నారు. మోదీ సర్కార్ వాళ్లకు ఎన్నో ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టింది. సంక్షేమానికి పాటుపడింది. మోదీ అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాలతో ముస్లింలు లబ్ది పొందుతున్నారు. పేదరికంలో ఉన్న ముస్లింలకు కచ్చితంగా నా వంతు సహకారం అందిస్తాను. ముస్లిం మహిళల బాధలు చూసి ట్రిపుల్ తలాఖ్ ను రద్దు చేసినం."అని భరోసా ఇచ్చారు. కోడూరి రవి నాకు అత్యంత సన్నిహితుడు. అతను ఇక్కడ అందరితో కులమతాలకతీతంగా కలిసి ముస్లింలతో కూడా మంచిగా ఉండేవాడు. అందుకనే నేను.. రవన్న కుమారుడు కేపీపీ చంద్ర టింకును అభ్యర్థిగా నిలబెట్టాను. అదేవిధంగా గతంలో డిప్యూటీ మేయర్ గా పనిచేసిన గుగ్గిళ్లపు మంజుల రమేష్ గారిని కూడా మీరు ఆశీర్వదించాలి.'అని విజ్ఞప్తి చేశారు.అంతకు ముందు నగరంలోని వినాయక్ నగర్ ఆ తరువాత విద్యానగర్ ట్యాంక్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగుల్లో పాల్గొన్న 10, 11, 48, 21, 22 డివిజన్ల అభ్యర్థులు డి.శంకర్, పండుగ స్వప్న, కర్ర పద్మ, కొండపల్లి సతీష్, బండ రమణారెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. 10వ వార్డును నేనే దత్తత తీసుకుంటా...అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు.వినాయక్ నగర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ 'మాజీ మేయర్ డి.శంకర్ అన్న నాకు ఆప్తుడు. 2000 సంవత్సరం నుండి నన్ను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. డి.శంకర్ లేకుంటే అర్బన్ బ్యాంకు ఉండేదే కాదు... అర్బన్ బ్యాంకులోని పైసలను దోచుకోవాలని చూస్తే అడ్డుకున్న వ్యక్తి డి.శంకర్, పేదలకు రుణాలిచ్చి ఆదుకున్న వ్యక్తి. డి.శంకర్ ను పోటీ చేయాలని నేనే రిక్వెస్ట్ చేసిన. ఇకపై 10వ డివిజన్ ను నేనే దత్తత తీసుకుంటా. శంకరన్న వంటి మంచి వ్యక్తిని కార్పొరేటర్ గా బంపర్ మెజారిటీతో గెలిపిస్తే ఈ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటా.అని చెప్పారు. కురుమ వాడలో స్మశాన వాటికను అభివృద్ధి చేశాం. పోలింగ్ ట్రైనింగ్ సెంటర్ (పీటీసీ) నుంచి తాగు నీటి సప్లై కొంచెం ఇబ్బందికరంగా ఉంది. దానిని త్వరలో తొలగిస్తాం బిజెపి మేరవగానే మిగతా పనులను పూర్తి చేస్తాం. ఈ రెండు డివిజన్లో డ్రైనేజీలన్నింటిని పూర్తి చేయిస్తాం అన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

**బిఆర్ ఎస్ అభ్యర్థుల తరపున ప్రచారంలో**
**పాల్గొన్న, మాజీ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి6 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభ్యర్థించారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ లోని 9వ వార్డు మొదలు 18 వార్డులల్లో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అధికార పార్టీ బెదిరింపులకు భయపడకూడదని ప్రలోభాలకు లొంగొద్దని అన్నారు. 9 వార్డులో బేగరి అనిల్ 10దో వార్డులో పెద్దొల గోపాల్, 12వ వార్డులో మిట్ట లతా దేవిని, 13వ వార్డు చాకలి కృష్ణ, 14 తలారి యాదయ్య, 15వ వార్డు నత్తి లావణ్య కృష్ణారెడ్డి, 16వ వార్డు కనకమామిడి నవనీత మల్లారెడ్డి,17వ వార్డు ఆనంద్ కడమంచి,18వ వార్డు అభ్యర్థి దండు లత గౌరి సత్యంల ను గెలిపించాలని కోరారు. ఆంజనేయ స్వామి లేని ఊరు లేదు కెసిఆర్ పథకం అందని ఇల్లులేదు.



# యూరియా యాప్ అడ్డంకి.. అన్నదాతలకు అగ్నిపరీక్ష

**యాప్ లోపాలతో యూరియా దొరకదా?**
**రైతుల్లో ఉవ్వెత్తున ఆగ్రహం**
**సర్వర్ డౌన్.. సాగు స్ట్రైస్!**
**యూరియా యాప్‌పై రైతుల మండిపాటు**
**చిలుకూరులో రైతుల ఆందోళన..**
**యూరియా కోసం ప్యాక్స్ కు తాళం**



**కోదాడ, ఫిబ్రవరి 6 (నినాదం):** యూరియా యాప్ తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా సరఫరా సక్రమంగా జరగడం లేదంటూ ఆగ్రహించిన రైతులు శుక్రవారం ఉదయం చిలుకూరులో సిబ్బందిని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(ప్యాక్స్) కార్యాలయంలోకి వెళ్లనీయకుండా తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. గోదాంకు కూడా తాళం వేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... రైతులకు అత్యవసరమైన యూరియా సరఫరాలో నూతనంగా ప్రవేశపెట్టిన యాప్ తో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, స్టాక్ వివరాలు కూడా సరిగా ఉండడం లేదని ఆరోపించారు. సొంత ప్రాంతంలోని సహకార సంఘంలో కాకుండా ఎక్కడో దూరప్రాంతాల్లో ఉన్న ప్యాక్స్ లో యూరియా తీసుకోవాలంటున్నట్లుగా వారు ఆరోపిస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే వ్యవసాయం ఆందోళనకరంగా మారుతుందని అంటున్నారు. ఈ విషయమై ప్యాక్స్ సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణను సంప్రదించగా ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లావ్యాప్తంగా రైతులు యాప్ లో యూరియా బుక్ చేసుకుంటే ఏ ప్రాంతంలోనైనా వారికి యూరియా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వ్యవసాయ అధికారులు ఈ సమస్యను పరిష్కరిస్తారని అన్నారు.

# రెడ్డి స్మశాన వాటికను వైకుంఠధామంగా చేస్తున్నాం

**కార్పొరేటర్ శాంతి సాయిజెన్**



**కాప్రా, ఫిబ్రవరి6 (నినాదం ) :** నాచారంలో రెడ్డి స్మశాన వాటికను వైకుంఠధామంగా తయారు చేస్తున్నాం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ . నాచారం సర్కిల్ నాచారం డివిజన్ రెడ్డి సంఘం స్మశాన వాటికలో 58 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ రెడ్డి సంఘం నాయకులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రెడ్డి సంఘ నాయకులతో మాట్లాడుతూ ఇంకా ఏం అవసరం ఉన్నా అధికారులకు తెలియజేయాలని అధికారులకు తక్షణమే ఇంకా ఏమైనా నిధులు అవసరం ఉంటే ప్రతిపాదనలు తయారు చేయించాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ ఉమామహేశ్వరి, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, రమణారెడ్డి, శంకర్ రెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసుల పట్ల పోలీసుల నిర్లక్ష్యంపై పోరాటం

**కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్.**




**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం) :** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కేసులపై బాధితులకు న్యాయం చేయడంలో జిల్లాలోని పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. మంకమ్మ తోటలోని జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 261ఎస్సీ ,ఎస్టీ, కేసులకు ఎఫ్ఐఆర్ దశలో 154 కేసులు ఉన్నాయని 2024 నుండి 26 వరకు ఛార్జ్ షీట్ నమోదైన కేసులు కేవలం 12 మాత్రమే ఉన్నాయని శిక్షలు పడిన కేసులు కేవలం ఒకటి మాత్రమే ఉందని ఇతర పెండింగ్ కేసులు 94 ఉన్నాయని ఈ విధంగా సకాలంలో కేసులు విచారణ పూర్తి చేసి కోర్టులకు సాక్షాదారాలను సమర్పించడంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన భూతం భాగ్యమ్మ 2024వ సంవత్సరంలో కేసు నమోదు అయినప్పటికీ 2026 సంవత్సరం వరకు చార్జిషీట్ దాఖలు చేయలేదని ఇంత నిర్లక్ష్యం, జాప్యం ఎందుకని ప్రశ్నించారు. ఈ కేసులో నిందితుల నుండి బాధితులకు ప్రాణహాని ఉందని అనేకసార్లు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన కనీసం రక్షణ కల్పించలేకపోయారని విమర్శించారు. క్రైమ్ నెంబర్ 124/2024 కేసు లోని నిందితులే మళ్ళీ 2025 వ సంవత్సరంలో మిరియాల కృష్ణమూర్తి, టేకు నర్సింహులపై హత్యాయత్నాన్ని పాల్పడినారని ఈ విధంగా దళితులపై నిరంతరం దాడులు దౌర్జన్యాలు జరుగుతుంటే పోలీసులు పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు షెడ్యూల్ కులాల షెడ్యూల్ తెగల అత్యాచారల నిరోధక చట్టం 1995 నిబంధనల ప్రకారం బాధితులకు రక్షణ లైసెన్సుల గన్నులు ఇవ్వాలని బాధితుల బస్తీ ని పోలీసులు నిరంతరం గస్తీ నిర్వహించి నీళ్లు, బట్టలు, ఆశ్రయం వైద్యం ప్రభుత్వ రక్షణ చర్యలు చేపట్టాలని చట్టంలో ఉన్నప్పటికీ ప్రభుత్వం అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు డిఎస్పి స్థాయి పోలీస్ అధికారులతో 30 రోజుల్లో గా పూర్తి విచారణ చేయాలని చట్టం చెబుతున్న ఇందుకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు. కుల వివక్ష అంటరానితనానికి గురై సమాజంలో రెండో తరగతి పౌరులుగా జీవిస్తున్న దళితులకు ప్రత్యేక రక్షణ చట్టాలు సదుపాయాలు జీవోలు వచ్చిన వారిపై నిత్యం దాడులు దౌర్జన్యాలు, జరుగుతున్నాయని అన్నారు. ఎస్సీ ఎస్టీ చట్టాల్ని హక్కులు చూసి దళితేతరులు అన్ని సదుపాయాలు దళితులకేనా ఇంకా ఎంత కాలం కొనసాగుతుంది అని ప్రశ్నిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో బాధితులు భూతం మల్లేష్, కల్లెం శివాజీ, టేకు నర్సింహులు, మిరియాల కృష్ణమూర్తి ఉన్నారు.

# అల్వాల్ టెంపుల్ పరిధిలో కూల్చివేతల సమాచారం.. స్థానికుల్లో ఆందోళన

**అల్వాల్, ఫిబ్రవరి6 (నినాదం):** అల్వాల్ టెంపుల్ పరిధిలోని జగీర్ భూములలో 1954 నుంచి నివాసం ఉంటున్న కుటుంబాలను తొలగించి కూల్చివేతలు చేపడతామని ఎండోమెంట్ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో స్థానికుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దశాబ్దాలుగా అక్కడే నివసిస్తూ జీవనం సాగిస్తున్న తమను ఒక్కసారిగా ఖాళీ చేయాలన్న నిర్ణయం అన్యాయమని స్థానికులు వజ్రం నర్సింగరాజ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్నిటిని కూల్చివేస్తామని అధికారులు చెప్పడంతో తమ భవిష్యత్ పరిస్థితి ఏమిటని ఆందోళనలో పడ్డారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం, తెలంగాణ
07 ఫిబ్రవరి 2026


## టెన్త్ విద్యార్థులకు డివైఎఫ్ఐ అండ...

### మోడల్ టెస్ట్ ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ

### ప్రభుత్వ స్కూల్ విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించాలి

### కృష్ణ నాయక్



**మహేశ్వరం, ఫిబ్రవరి 6 (నినాదం):** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఫలకనుమా ప్రభుత్వ బాలికల పాఠశాలలో టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులకు మోడల్ టెస్ట్ ఆల్ ఇన్ వన్ బుక్స్ ను డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ... ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు టెన్త్ క్లాస్ బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఉన్నత విద్యలో ముందుకు వెళ్లాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు సరైన మార్గదర్శకత్వంతో, మోడల్ పరీక్షలను సాధన చేస్తే తప్పకుండా మంచి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ చంద్ర కాలేజ్ సహకారంతో ఈ ఆల్ ఇన్ వన్ మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా డివైఎఫ్ఐ నిరంతరం పనిచేస్తోందని కృష్ణ నాయక్ పేర్కొన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమబద్ధంగా చదివితే భవిష్యత్తులో మంచి అవకాశాలు అందుకుంటారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శ్రీను, రాజేష్, హనుమంతు, గోపాల్, యం.వి. ఫౌండేషన్ సభ్యులు వినోద, పాఠశాల ఉపాధ్యాయురాలు మంజుల, చత్రినాక పోలీస్ కానిస్టేబుల్ వరప్రసాద్ తో పాటు పలువురు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వ స్కూల్ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని డివైఎఫ్ఐ నాయకులు స్పష్టం చేశారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

### రూ.10 లక్షలతో గ్రామ సమాఖ్య సంఘ భవనం

### గ్రామాభివృద్ధే లక్ష్యం

### సర్పంచ్ కామల్ల రామస్వామి



**మహేశ్వరం, ఫిబ్రవరి 6 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం పరిధిలోని శిరసనగండ్ల గ్రామపంచాయతీ పరిధిలో మహిళా సాధికారతకు బాటలు వేస్తూ గ్రామ సమాఖ్య మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కామల్ల రామస్వామి మరియు ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి శుభారంభం చేశారు. రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ భవనానికి గురువారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కామల్ల రామస్వామి మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్య, మహిళా సంక్షేమం, పేదల గృహావసరాలపై ప్రత్యేక దృష్టి సారించిందని, అదే దిశగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గ్రామ సమాఖ్య మహిళా సంఘ భవనం నిర్మాణం ద్వారా మహిళలకు సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ భవనం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నిర్మాణం జరుగుతుందని అన్నారు.ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ...మహిళల అభివృద్ధే గ్రామ అభివృద్ధికి పునాదని పేర్కొంటూ, మహిళా సంఘాలకు స్థిర వేదిక కల్పించాలనే లక్ష్యంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. నిర్మాణ పనులు నాణ్యతతో, గడువులోపు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దివ్య, ఏ.పీ.ఎం శ్రీనివాసులు, గ్రామ మహిళ సమైక్య అధ్యక్షురాలు చంద్రకళ, జయమ్మ,పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు పగడాల వెంకటయ్య, గ్యార నరేష్, పీ.ఏ.సి మాజీ చైర్మన్ కడారి వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి దిశగా శిరసనగండ్ల గ్రామపంచాయతీ చేపడుతున్న పనులు ప్రజల్లో ఆశావహ వాతావరణాన్ని తీసుకొస్తున్నాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

### తృటిలో తప్పిన పెను ప్రమాదం : పలువురికి గాయాలు



**జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం):** హుజురాబాద్ నుండి జమ్మికుంటకు 40 మంది ప్రయాణికులతో వస్తున్న మినీ ఆర్టిసి బస్సు ను అతివేగంగా నడుపుతూ ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎక్కే క్రమంలో డ్రైవర్ అజాగ్రత్తతో నడపడం వల్ల పక్కనే ఉన్న డివైడర్లు ఢీకొట్టడంతో బస్సు ముందు భాగం దెబ్బతినడంతో పాటు టైరు పేలిపోయింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సు నడుపుతున్న డ్రైవర్లు అతివేగంగా నడపడంతో ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు ఉన్నతాధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకున్న పాపాన పోవడం లేదు. బస్టాండ్ లోపలికి బస్సులు వెళ్తున్న క్రమంలో సైతం అతివేగంగా బస్సులు నడుపుతున్నారని ప్రయాణికులు స్థానికంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జమ్మికుంట నుండి హుజురాబాద్ వెళ్తున్న క్రమంలో సైతం ఒక ఆర్టీసీ బస్సు ను మరొక ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఓవర్టేక్ చేయడంతో ఇందిరానగర్ సమీపంలో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. స్వల్పంగా గాయపడిన ప్రయాణికులను 108 సిబ్బంది ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా బీఆర్ఎస్ నాయకుడు

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్

### కష్టకాలంలో జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటాం

### సిఎల్ శ్రీనివాస్ యాదవ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 6 (నినాదం):** జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ భరోసా ఇచ్చారు. మండల పరిధిలోని వెల్జాల్ గ్రామపంచాయతీ, ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన తలకొండపల్లి మనం దినపత్రిక రిపోర్టర్ రాచాలపల్లి రాజు తండ్రి రాచాలపల్లి రాములు (70) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందిన విషయం తెలుసుకున్న సిఎల్ శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం స్వయంగా గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మృతుని మృతదేహానికి నివాళులర్పించిన ఆయన, రాచాలపల్లి రాములు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జర్నలిస్టు రాచాలపల్లి రాజును పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇలాంటి కష్టకాలంలో జర్నలిస్టు కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వ్యక్తిగతంగా కూడా సహకారం అందిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తనవంతుగా రూ.4,000 నగదు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే వెల్జాల్ సర్పంచ్ వానరాసి రాములమ్మ తనయుడు వెంకటేష్ తనవంతుగా 50 కేజీల బియ్యం, వార్డు సభ్యుడు మస్కా వెంకటయ్య రూ.1,000 నగదు సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహీమాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు మస్కా వెంకటయ్య, మాజీ వార్డు సభ్యుడు జంగయ్య, డ్రైవర్ ఆర్. శ్రీను, నరసింహ, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలిపారు. జర్నలిస్టు కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని, అవసరమైన ప్రతి సమయంలో సహాయం అందిస్తామని సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ భరోసా

- రెండు కుటుంబాలకు కలిపి రూ.10,000 ఆర్థిక సాయం చేసిన దశరథ్ నాయక్
- నేనావత్ బుజ్జి కుటుంబానికి రూ.10,000 అందించిన సర్పంచ్ సేవ్య నాయక్



**మహేశ్వరం ఫిబ్రవరి 6 (నినాదం):** అకాల మరణాలతో దిక్కుతెలియని స్థితిలో ఉన్న కుటుంబాలకు మానవత్వంతో అండగా నిలిచింది జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్. కడ్తాల్ మండలం గానుగుమర్ల తండ గ్రామపంచాయతీ పరిధిలోని కానుగు భాయ్ తండాలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ నేనావత్ బుజ్జి మృతి చెందిన విషయం తెలుసుకున్న కడ్తాల్ మాజీ జడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ మృతురాలి నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, తమ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎల్లప్పుడూ సహాయం అందిస్తామని భరోసా ఇచ్చి, తక్షణ ఆర్థిక సాయంగా రూ.5,000లను నేనావత్ బుజ్జి కుటుంబానికి అందజేశారు. అలాగే ఈ విషాద సమయంలో స్థానిక సర్పంచ్ సేవ్య నాయక్ కూడా మానవత్వంతో స్పందించి నేనావత్ బుజ్జి కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ హనుమ హైదరాబాదులో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న సమయంలో హార్ట్ ఎటాక్‌తో మృతి చెందిన విషయం తెలుసుకున్న జర్పుల దశరథ్ నాయక్, ఆ కుటుంబాన్ని పరామర్శించి మృతుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపిన ఆయన, ఇలాంటి కష్టకాలంలో తమ చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ.5,000లను కేతావత్ హనుమ కుటుంబానికి తక్షణ సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీను నాయక్, ప్రేమ జవహర్ లాల్ నాయక్ మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్, మాజీ ఎంపిటిసి సొమ్లసక్రి, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ రైతు సమితి అధ్యక్షులు నరసింహ, గ్రామ కమిటీ అధ్యక్షులు పాండు నాయక్, వార్డు సభ్యులు చాంది, లక్ష్మణ్, నాగార్జున, మాజీ ఉపసర్పంచ్ శారద, నాయకులు పాండు, భీమన్, శంకర్, జగన్, భాస్కర్, హరి, రాజశేఖర్, గోపాల్, పత్తి రాందాస్, కళ్యాణ్, శీను చందర్, రవి కిషన్ తదితరులు పాల్గొని కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

## పహాడీ షరీఫ్ ఉర్స్ షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





- హజరత్ సయ్యద్ బాబా షర్ఫుద్దీన్ సాహోర్వర్ది 760వ ఉర్స్‌కు ఘన నివాళులు
- దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వర్ధిల్లాలి
- మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, ఫిబ్రవరి 6 (నినాదం):** మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పహాడీ షరీఫ్ దర్గాలో నిర్వహించిన హజరత్ సయ్యద్ బాబా షర్ఫుద్దీన్ సాహోర్వర్ది (రహ్మతుల్లా) గారి 760వ ఉర్స్ షరీఫ్ వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా కొనసాగాయి. ఈ పవిత్ర ఉర్స్ వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి (డిబిఆర్) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కె ఎల్ ఆర్, డివిఆర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దర్గా ప్రాంగణానికి చేరుకొని బాబా వారి సమాధిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు (దువా) నిర్వహించారు. బాబా వారి ఆశీస్సులతో దేశం, రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావాలని, అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో కలిసి జీవించాలని ప్రార్థించారు.అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ...పహాడీ షరీఫ్ ఉర్స్ షరీఫ్ అనేది కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని, ఇది సర్వమానవ సౌభ్రాతృత్వం, శాంతి, సమానత్వానికి ప్రతీకగా నిలిచే మహత్తర ఆధ్యాత్మిక ఉత్సవం అని పేర్కొన్నారు. బాబా వారి సందేశం నేటి సమాజానికి అత్యంత అవసరమని, ప్రేమ, సహనం, ఐక్యతే సమాజ పురోగతికి పునాదని తెలిపారు.ఈ సందర్భంగా ఖూ=, ఐదీ=లు నియోజకవర్గ ప్రజలందరికీ 760వ ఉర్స్ షరీఫ్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాబా వారి కరుణతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, సమృద్ధి వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ ఉర్స్ వేడుకల్లో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు మరింత శోభను చేకూర్చారు. భక్తులతో పహాడీ షరీఫ్ ప్రాంతం పుణ్యక్షేత్రంగా మారి, భక్తి వాతావరణంతో కళకళలాడింది. ఉర్స్ సందర్భంగా పహాడీ షరీఫ్ పరిసర ప్రాంతాల్లో ఆధ్యాత్మిక ఉత్సాహం వెల్లివిరిసి, శాంతి–సౌభ్రాతృత్వ సందేశం ప్రజల్లో మరింత బలంగా వినిపించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెద్దలు అభిమానులు స్థానిక ప్రజలు భక్తులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అక్షరాభ్యాసం, అన్నప్రాసన




**అశ్వాపురం, ఫిబ్రవరి 6 (నినాదం):** మండలం పరిధిలోని మల్లెలమడుగు గ్రామం, అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్పంచ్ మచ్చా నరసింహారావు చేతుల మీదుగా అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారుల విద్యా జీవితం సక్రమంగా ప్రారంభం కావాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. అదే విధంగా చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, బాలల ఆరోగ్యం, పోషణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సెక్టర్ సూపర్వైజర్ ధనలక్ష్మి తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రెడ్డి అరుణ, ఎంపీపీ ఎస్ స్కూల్ ఎస్‌జీటీ శ్యాంసుందర్, చిన్నారులు, వారి తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెరగడమే కాకుండా, తల్లిదండ్రుల్లో కూడా అవగాహన మరింత పెరుగుతుందని సర్పంచ్ తెలిపారు.

## ఎన్నికల కోడ్‌కు తూట్లు?

### జమ్మికుంటలో అంగన్‌వాడీ టీచర్ బహిరంగ రాజకీయాలు..

### విచారణ చేసి చర్యలు చేపట్టాలి...

### కాంగ్రెస్ నేత సాయిని రవి



**జమ్మికుంట, ఫిబ్రవరి 6 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలోనూ ప్రభుత్వ వ్యవస్థ తటస్థతపై తీవ్ర సందేహాలు తలెత్తుతున్నాయి.? జమ్మికుంట మున్సిపాలిటీ 17వ వార్డుకు చెందిన ప్రభుత్వ అంగన్‌వాడీ టీచర్ పుల్లూరి కవిత బీఆర్ఎస్‌కు అనుకూలంగా వ్యవహరించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆమె పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతుండటంతో, నిబంధనలు అమలు అవుతున్నాయా లేదా అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.ఈ ఘటనపై సమాచారం అందుకున్న కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంబంధిత టీచర్‌ను ప్రశ్నించగా, ఎన్నికల కోడ్‌ను పట్టించుకోకుండా స్పందించినట్లు కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు రాజకీయాలకు దూరంగా ఉండాల్సి ఉన్నా, ఇందుకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడం ప్రభుత్వ యంత్రాంగంపై విమర్శలకు దారితీస్తోంది. ముఖ్యంగా ఈ వ్యవహారంపై ఎన్నికల అధికారులు, శాఖాధికారులు స్పందించకపోవడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనపై తక్షణమే విచారణ చేపట్టి, తప్పిదం నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పద్మనాయక వెలమ సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

### వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్ రావు




**కరీంనగర్, ఫిబ్రవరి 6(నినాదం)**

రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి వెలమల జాతిని అసభ్యకర మాటలు అనడం సమంజసం కాదని పద్మనాయక వెలమ సంఘంజిల్లా అధ్యక్షులు జువ్వాడి వేణుగోపాల్ రావు అన్నారు. శుక్రవారం రోజున పద్మనాయక కళ్యాణమండపం లో ఉపాధ్యక్షులు గండ్ర సంపత్ రావు, కార్యదర్శి చీటి ప్రకాష్ రావు తో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వేణుగోపాల్ రావు మాట్లాడుతూ, సిఏం రేవంత్ రెడ్డి గురువారం రోజున చొప్పదండి, మండలం గుమ్లాపూర్ లో ప్రజా పాలన అభివృద్ధి సభ లో వెలమ కులాన్ని కించపరిచే విధంగా అనుచిత వాక్యాలు చేయడం బావ్యం కాదన్నారు. వెలుమ కులం లో కుడా కాంగ్రెస్ అభిమానులు, పార్టీ నాయకులు ఉన్నారని, ఒక వ్యక్తి కేసిఆర్ పై కోపం తో మొత్తం వెలుమ జాతిని దుషించడం మంచిది కాదని హితావు పలికారు. ఈ లాంటి పరిణామాలు మళ్ళీ పునరావుతం అయితే వెలమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్, గీతాభన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వనికి, సిఏం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో బోయినిపెల్లి భూపతి రావు, నిమ్మనేని భీంరావు,వాల శంకర్ రావు, జువ్వాడి అనిల్,చిట్నేని మోహన్ రావు.జూపెల్లి మాధవరావు, జోగినిపెల్లి రాజగోపాల్ రావు,సాల్లేపాటి వేణుగోపాల్ రావు,శ్రీపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 7 ఫిబ్రవరి 2026


## గుండాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఓఎస్‌డి



**గుండాల, ఫిబ్రవరి 6 (నినాదం):** శుక్రవారం ఓ ఎస్ డి జి.నరేందర్ గుండాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, రికార్డులు, మల్ఖానా, స్టేషన్ డైరీ, పెండింగ్ కేసులు మరియు స్టేషన్ నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. ఓ ఎస్ డి సిబ్బందితో సమావేశమై వారి పనితీరును తెలుసుకుని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలనీ సూచనలు తెలియచేశారు.ముఖ్యంగా కేసుల వేగవంతమైన దర్యాప్తు, స్టేషన్ శుభ్రత, రికార్డుల సరైన నిర్వహణ, మరియు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని ఆదేశించారు. ఎక్సమిస్ట్ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.స్టేషన్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలు, భద్రతా చర్యలు మరియు సిబ్బంది హాజరు పరిస్థితిని కూడా పరిశీలించారు. స్టేషన్ పరిధిలో జరుగుతున్న చట్టవ్యవస్థ పరిస్థితులపై వివరాలు తీసుకుని అవసరమైన సూచనలు అందించారు.ఈ విజిట్ సందర్భంగా ఎస్ ఐ సైదా రావూఫ్ , గుండాల సీఐ తిరుపతి,స్టేషన్ సిబ్బంది హాజరై ఓ ఎస్ డి కి అవసరమైన సమాచారం అందించారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత



**మల్లాపూర్, ఫిబ్రవరి 06 (నినాదం):**
మల్లాపూర్ మండల కేంద్రంలోనీ కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత శుక్రవారం తనికి చేశారు. మెనూప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. బీఎల్వోలతో సమావేశం నిర్వహించి అదికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ఆర్ఐ లు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ నుంచే అక్షరాభ్యాసం విద్యకు బలమైన పునాది



**అశ్వాపురం, ఫిబ్రవరి 6 (నినాదం):**
అంగన్వాడీ కేంద్రాలలో మూడేళ్ళు నిండిన చిన్నారులకు దిద్దించే అక్షరాలతోనే విద్యను ప్రారంభిస్తే చిన్నారుల బౌతవ్యం బంగారు బాటలు వేసుకునేందుకు తోడ్పాటు అవుతుందని ఐసిడిఎస్ అశ్వాపురం సెక్టార్ సూపర్వైజర్ స్వప్న రెడ్డి అన్నారు. శుక్రవారం అశ్వాపురం ఐదో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. మూడేళ్ళు నిండిన చిన్నారులను అంగన్వాడీలకు పంపించడం ద్వారా వారికి అక్షరాలతో పాటు బాల్యానికి అవసరమైన ఆటపాటలు, ఆట వస్తువుల మధ్యన బాల్యం గడుస్తోందన్నారు. తద్వారా ఐదేళ్ళు నిండిన తర్వాత ఇతర పాఠశాలకు పంపిస్తే వారికి మరింత చురుకుదనం వస్తుందన్నారు. అంతేకాకుండా క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించడం ద్వారా వారికి పౌష్టిక ఆహారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేలా కేంద్రాల నిర్వహకులు చూసుకుంటారన్నారు. మూడేళ్ళు నిండిన తర్వాత అంగన్వాడీలకు కాకుండా కార్పొరేట్ వైపు మొగ్గు చూపి అధిక ఫీజులు వెచ్చించి చిన్నారులను పాఠశాలలకు పంపిస్తే వారిపై ఒత్తిడి పడే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో అంగన్వాడీలలో దొరికే సౌలభ్యత ఉండదన్నారు. అంతేకాకుండా బాల్యంలో కొన్ని రోజులు చిన్నారుల మోమున బోసి నవ్వులు ఉస్తాకరమైన ఆటలతో కొనసాగితేనే బాల్యానికి పరమార్థం ఉంటుందన్నారు. చిన్నారులు తల్లిదండ్రులు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు చిన్నారులను పంపించాలని ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ వాసం రమాదేవి, ఆయా మంజుల చిన్నారుల తల్లులుపాల్గొన్నారు.

## చింతిర్యాల కాలనీ పంచాయతీని సందర్శించిన డిఎల్ పి ఓ




**అశ్వాపురం, పిబ్రవరి 06( నినాదం):**
మండల పరిధిలోని చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయతీ ని శుక్రవారం డిఎల్ పిఓ రమణారావు, ఇన్చార్జి ఎంపీడీవో ముత్యాలరావు సందర్శించారు. గ్రామపంచాయతీలో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన అధికారులు గ్రామపంచాయతీ భవనం తొందరగా పూర్తి చేసి పాలకవర్గానికి అప్పజెప్ప వలసిందిగా కాంట్రాక్టర్ ఆదేశించారు.అలాగే 1992లో నిర్మించిన వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు వచ్చిందని సర్పంచ్ ఉప సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి
ఆర్ బ్ల్యూఎస్ ఈ ఈ తో చరవాణిలో మాట్లాడి దానిని వెంటనే కొత్తది పునర్నిర్మాణం చేపట్టే విధంగా కృషి చేయాలని తెలిపారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఈ వేసవికాలంలో మంచినీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలని గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించాలని, ఎన్ఆర్ఈజీఎస్ పనులను గుర్తించేటప్పుడు పాలకవర్గానికి తెలియజేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొరస అలివేలు ఉప సర్పంచ్ వెన్న అశోక్ కుమార్ కార్యదర్శి సవలం శాంతి ఫీల్డ్ అసిస్టెంట్ కురసం శ్రీను సంద్రల బోరు కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాల పేరుతో రాజకీయ నాటకం

### -మూడు చెక్కలపల్లి సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ విమర్శ



**నల్లబెల్లి, పిబ్రవరి 6 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోదావరి జలాలకు కాంగ్రెస్ నాయకులు పూజలు చేయడం పూర్తిగా హాస్యాస్పదమని మూడు చెక్కలపల్లి,గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ తీవ్రంగా విమర్శించారు. ఒకవైపు ఏజెన్సీ గ్రామాలు, వేలాది ఎకరాల సాగు భూములను ముంపుకు గురి చేసే కుట్రలు చేస్తూనే మరోవైపు ప్రజలను నమ్మించేందుకు గోదావరి జలాలపై కపట ప్రేమ వలకబోస్తూ పూజలు చేయడం కాంగ్రెస్ నేతల ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు.మండలానికి గోదావరి జలాలు తరలివచ్చే మాన్సింగ్ తండా మెయిన్ కెనాల్ వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో గోదావరి జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగయ్య చెరువు ప్రాజెక్టు పేరుతో ఏడు గ్రామాలు, వేలాది ఎకరాల సాగు భూములను ముంపుకు గురిచేయాలని యత్నించిన విషయం మండల ప్రజలకు స్పష్టంగా తెలుసన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతుల ప్రయోజనమే లక్ష్యంగత బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతుల విజ్ఞప్తి మేరకు ముంపు సమస్యను పూర్తిగా నివారిస్తూ ప్రాజెక్టును పునర్రూపకల్పన చేశారని తెలిపారు. నల్లబెల్లి మండలంతో పాటు ఖానాపూర్, నర్సంపేట, చెన్నారావుపేట మండలాలను సస్యశ్యామలం చేయడమే ధ్యేయంగా రిటైర్డ్ ఇంజనీర్లతో ప్రత్యేక సర్వేలు చేపట్టి గోదావరి జలాల తరలింపుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేశారు.ఈ సమస్యను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి రూ.305 కోట్ల నిధులను విడుదల చేశారని చెప్పారు. ఈ నిధులతో రామప్ప వద్ద పంప్‌హౌస్ ఏర్పాటు చేసి రెండు పైపులైన్ల ద్వారా రంగయ్య చెరువు, పాకాల, మాదన్నపేట చెరువులకు గోదావరి జలాలు తరలించడంతో పాటు బీడు భూములను సైతం సాగులోకి తీసుకొచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదికలపై ఆగ్రహం,అయితే ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత దొంతి మాధవరెడ్డి మరోసారి వేలాది ఎకరాల భూములు, ఏజెన్సీ గ్రామాలను ముంపుకు గురిచేసేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి నివేదికలు పంపిన విషయం నియోజకవర్గ ప్రజలకు తెలిసిందేనని సర్పంచ్ ఆరోపించారు.లోపాయికారిగా ముంపు కుట్రలు చేస్తూనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు తమ నేత తీసుకువచ్చిన గోదావరి జలాలంటూ పూజలు చేయడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.పనులు పూర్తి చేయాలన్న డిమాండ్,ఎమ్మెల్యేకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నల్లబెల్లి మండల రైతాంగంతో పాటు నియోజకవర్గ రైతులకు గోదావరి జలాలు సమృద్ధిగా అందేలా నిలిచిపోయిన కుడి, ఎడమ కాలువల పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన కాలువలకు తూములు ఏర్పాటు చేసి అన్ని చెరువులు నిండేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇస్లావత్ రవీందర్, బానోతు వనిత, లక్ష్మణ్, అరుణ, శ్రీను, విజయ నరసింహ, ప్రేమ్‌కుమార్, సపావట్ స్వరూప, మంగణ నాయకులు, గ్రామ పార్టీ మూడు మంజీలాల్, ఉపాధ్యక్షులు బోడ సురేష్, బోమ్మిడి శివారెడ్డి, బానోతు బక్షనాయక్, నరసింహ చారి, సతీష్, ఉమేష్, ప్రశాంత్ రెడ్డి, సాయిలు, యాకన్న, రమేష్, చిన్నయాకు, విజయ్, వెంకన్న, హుస్సేన్, వాల్యా సంగులాల్, రత్తి చంద్రు, యూత్ సభ్యులు బానోతు నితిన్, పవన్, యాకు, బన్నీ, మున్నా, నవీన్, దినేష్, సాయి, రణధీర్, రాంబాబు, సంతోష్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గోవిందాపూర్ ప్రాథమిక పాఠశాలపై జిల్లా స్థాయి తనిఖీలు




**నల్లబెల్లి, పిబ్రవరి 6 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని గోవిందాపూర్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా స్థాయి ప్రత్యేక బృందం క్షుణ్ణంగా తనిఖీ చేసింది. జిల్లా నోడల్ అధికారి వోదెల పార్థసారథి ఆధ్వర్యంలో టీం సభ్యులు తాటిపెల్లి చైతన్య, ఏ. కిరణ్‌లు పాఠశాల పనితీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు.ఉదయం ప్రార్థనా సమయం నుంచి సాయంత్రం పాఠశాల ముగింపు వరకు పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు,ఉపాధ్యాయుల బోధనా విధానాలు,విద్యార్థుల అభ్యాస స్థాయిని జిల్లా టీం నిశితంగా పరిశీలించింది. తరగతి గదుల్లో బోధన తీరును గమనించడంతో పాటు విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువుపై అవగాహనను పరీక్షించారు.మౌళిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనంపై పరిశీలనపాఠశాలలోని మౌళిక వసతులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం, పరిశుభ్రతను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించారు.రికార్డులు, బోధన సామగ్రిపై తనిఖీ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న లెసన్ ప్లాన్స్, పీరియడ్ ప్లాన్స్, బోధనాభ్యసన సామగ్రి, ఫార్మేటివ్ ,సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలు, వివిధ రకాల రిపోర్టులు, విద్యార్థుల నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, పాఠ్యపుస్తకాలు, అలైన్‌మెంట్ రికార్డులను జిల్లా బృందం క్షుణ్ణంగా పరిశీలించింది.విద్యార్థులు చదువుతో పాటు ఆటలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న తీరుపై ప్రశంసలు వ్యక్తం చేసింది. పాఠశాలలో అనుసరిస్తున్న విద్యా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని జిల్లా టీం అభిప్రాయపడింది.ఈ తనిఖీ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ నిమ్మటూరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుగులోతు లింగయ్య పాల్గొన్నారు.

## ధర్మరావుపల్లిలో ఉపాధి హామీ ఫీడర్ ఛానల్ పనులకు శ్రీకారం

### -గ్రామ సాగునీటి వసతులు మెరుగుపడేలా చర్యలు సర్పంచ్ ముష్క పోషాలు



**నల్లబెల్లి, పిబ్రవరి 6 (నినాదం):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం,ధర్మరావుపల్లి,గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ ఛానల్ (కాలువ) పనులకు సర్పంచ్ ముష్క పోషాలు అధికారికంగా శ్రీకారం చుట్టారు. గ్రామంలో సాగునీటి వసతులు మెరుగుపడడంతో పాటు ఉపాధి కూలీలకు నిరంతర పనులు కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ స్వరూప రమేష్, పంచాయతీ కార్యదర్శి వేణుమాధవ్, టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్, ఎంపిడబ్ల్యూ రామచంద్రు పాల్గొన్నారు. గ్రామంలోని ఉపాధి కూలీలు పెద్ద సంఖ్యలో హాజరై పనుల్లో పాల్గొన్నారు.సర్పంచ్ ముష్క పోషాలు మాట్లాడుతూ, ఫీడర్ ఛానల్ పనుల ద్వారా వర్షపు నీరు సమర్థవంతంగా కాలువల ద్వారా చెరువులు, పొలాలకు చేరుతుందని చెప్పారు. దీంతో భూగర్భ జలాల మట్టం పెరిగి రైతులకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా కూలీలకు ఉపాధి కల్పించడం సంతోషకరమన్నారు.ఉపసర్పంచ్ స్వరూప రమేష్ మాట్లాడుతూ, గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి వేణుమాధవ్ మాట్లాడుతూ, పనులు నాణ్యతతో పాటు పారదర్శకంగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టెక్నికల్ అసిస్టెంట్ సాయి కృష్ణ పనుల సాంకేతిక అంశాలను వివరించగా, ఫీల్డ్ అసిస్టెంట్ సుమన్ ఉపాధి కూలీలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఈ ఫీడర్ ఛానల్ పనులు త్వరితగతిన పూర్తి చేసి రైతులు, గ్రామస్తులకు ప్రయోజనం చేకూరేలా కృషి చేస్తామని పాలకవర్గం స్పష్టం చేసింది.

## ఇంకెంత కాలం యూరియా కోసం ఇబ్బందులు



**పాలేరు ఫిబ్రవరి 06( నినాదం):**
యూరియా కోసం ఇంకా ఎంత కాలం ఇబ్బందులు పడాలని.మా గ్రామం.మా సోసైటీ వద్ద యూరియా ను ఇతర ప్రాంతాలకు చెందిన రైతులు తీసుకెళ్లటం ఎంత వరకు సబబు అని.మా సోసైటీ యూరియా మాకే ఇవ్వాలని రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బోదులబండ సోసైటీ వద్ద శుక్రవారం యూరియా పంపిణీ కి చర్యలు చేపట్టారు. మొత్తం 440 యూరియా సోసైటీ లో నిల్వ ఉంది. వీటిని యాఫ్ లో నమోదు చేసుకున్న వివిధ .ప్రాంతాలకు చెందిన వారికి యూరియా ఇస్తుండటంతో స్థానిక రైతులు-అగ్రహం వ్యక్తం చేశారు. మా సోసెటీ రెతులు మాకే ఇవ్వాలని పంపిణీ,కార్యక్రమం ను అడ్డుకున్నారు. సోసైటీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు ఆందోళన తో చేసేది లేక.సోసైటీ సీఈవో జగదీష్ యూరియా పంపిణీ కార్యక్రమం ను నిలిపివేశారు. సోసైటీ వద్ద కు పెద్ద ఎత్తున రైతులు చేరుకున్నారు. ఆందోళన తీవ్ర స్థాయి కి చేరుతుండటంతో సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకున్నారు. సోసైటీ అధికారులు యూరియా పంపిణీ ని నిలిపివేయటంతో రైతులతో చర్చించి ఆందోళన విరమించేలా చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడారు..స్మార్ట్ ఫోన్ లేని రైతులు యూరియా ను ఎలా బుక్ చేసుకోవాలని సూచించారు. మా సోసైటీ యూరియా ను జిల్లాలో ఇతర ప్రాంతాల కు చెందిన రైతులకు ఇవ్వటం ను తీవ్రంగా ఖండించారు. నిబంధనలు ఎలా ఉంచుతారో మాకు తెలియదు.మా యూరియా ను మాకే ఇవ్వాలని.అధికారుల వద్ద తాడో పేడో తెల్చుకుంటామని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి వరకు యూరియా పంపిణీ చేయవద్దని రైతులు డిమాండ్ చేశారు. ఇక పైనంపల్లి సోసైటీ వద్ద యాఫ్ నమోదు లో సాంకేతిక సమస్యల కారణంగా రైతులు ఆందోళన చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యత

### -హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న.



**మహబూబాబాద్ ఫిబ్రవరి 06(నినాదం):**
శుక్రవారం జిల్లా కేంద్రం పాత కలెక్టర్ ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖలో వెటర్నరీగా ఉద్యోగం చేసి శుక్రవారం పదవీ విరమణ పొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి మందర మొక్కను బహుకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందాల్సిందేనని అన్నారు. ఒక పర్యావరణ వేత్త గా రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతూనే ఇలాంటి కార్యక్రమాలల్లో కూడా మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి మొక్కలు ఇస్తున్నానని తెలిపారు. ఒక పక్కన సర్వేలు రాబోయే రోజులల్లో తాగు నీరు దొరికే పరిస్థితి లేదని చెపుతున్నారు. వీటి నుంచి మనవులమైన మన మందరం ఏదో ఒక సందర్భంలో కాకుండా ఒక నిరంతర ప్రక్రియగా మొక్కలు నాటితే సకాలంలో వర్షాలు కురుస్తాయి. దీని వల్ల భూగర్భ జలాల సమస్య నుంచి మనలని మనం రాబోయే తరం వారికి కూడా నీరు అందించిన వారిగా చిరస్థాయిగా నిలిచిపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా అధికారి బి. కిరణ్ కుమార్,విశిష్ట అతిథి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్,బింగి సురేష్, వెటర్నరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన సర్పంచ్ సోయం లక్ష్మిదేవి




**దమ్మపేట, ఫిబ్రవరి 6(నినాదం):**
మండల పరిధిలోని తొట్టిపంపు పంచాయతీ చలమప్పగూడెం, మల్లమ్మగుంపు అంగన్వాడీ కేంద్రాలను స్థానిక సర్పంచ్ సోయం లక్ష్మీదేవి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు పట్టికను, పోషకహార పంపిణీ వ్యవస్థను సమగ్రంగా పరిశీలించారు. ప్రతి నెల ప్రభుత్వం అందించే పాలు గుడ్లు బాలామృతాన్ని గర్భిణీలకు సకాలంలో అందించాలని తెలిపారు. అలాగే అక్కడ సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ కలిసి భోజనం చేశారు.

## మోకిలా తాండ సర్పంచ్ వర్థ్య శాంతమ్మ ఆరు నెలల పాటు సస్పెండ్

**చేవెళ్ళ ఫిబ్రవరి 06(నినాదం):-** రంగారెడ్డి జిల్లా చేవెళ్ళ నియోజవర్గం శంకర్ పల్లి మండలం మోకిలా తాండ సర్పంచ్ వర్థ్య శాంతమ్మను ఆరు నెలల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ జరిజేశారు. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ప్రభుత్వ ఆస్తులను, చెట్లను,అధికార దుర్వినియోగం, కుటుంబ సభ్యులను పరిపాలనలో భాగం చేయడం తదితర అంశాలను పరిగణలకు తీసుకొని సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఆరు నెలల పాటు ఉపసర్పంచ్ కవితను సర్పంచ్ బాధ్యతలను నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు...

## యూరియా సరఫరాలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి

### -వనపర్తి ఏడిఏ ప్రభాకర్ రెడ్డి ఆదేశం




**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 6 (నినాదం)** యూరియా సరఫరాలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని వనపర్తి ఏడిఏ ప్రభాకర్ రెడ్డి పిఎసిఎస్ అధికారులను ఆదేశించారు. వనపర్తి మండలం రాజనగరం పిఎసిఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆన్లైన్ లో యూరియా రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఆన్లైన్ ద్వారా అమ్మకాలు చేపడుతున్న ఈ పాస్ మిషన్ ను, యూరియా నిలువలు, అమ్మకాలనుఏడిఏ ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సిఈఓ మహేందర్,కార్యాలయ సిబ్బంది ఉన్నారు. యూరియా కోసం కేశంపేట, గౌరీదేవి పల్లి,చిమనగుంటపల్లి, రాజపేట, నాగవరం, చిట్యాల, నాచహళ్లి, కదిరెపాడు,ఖాసింనగర్, పొలికపాడు గ్రామాల రైతులు వచ్చారు

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

శనివారం 7
ఫిబ్రవరి 2026


## బీఆర్ఎస్ లో వార్డు సభ్యుల చేరిక



మిర్యాలగూడ ఫిబ్రవరి 6(నినాదం ):మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ వార్డుసభ్యులు కవిత వెంకటరత్నం, మోతే వెంకటయ్య లు శుక్రవారం మాజీ సర్పంచ్ చిమట పద్మమదార్, ఉపసర్పంచ్ ఉప్పుతల మహేష్ ల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ల సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బాదలాపురం మాజీ సర్పంచ్ నల్లమేకల వెంకులు,రాచూరి నాగయ్య, రాయినిపాలెం ఉపసర్పంచ్ సతీష్,పోలగాని శ్రీను తదితరులున్నారు.

## పట్టణ అభివృద్ధి ప్రజాసంక్షేమ ధ్యేయం



**మిర్యాలగూడ ఫిబ్రవరి 6(నినాదం):**పట్టణ అభివృద్ధి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ ముస్లింలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం పట్టణంలోని పలు ప్రధాన మసీదుల వద్దకు వెళ్లిన ఆయన, అక్కడి ముస్లిం పెద్దలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో మిత్రపక్షాల అభ్యర్థుల గుర్తుపై ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించి, పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గంగా-జమునా తెహజీబ్ సంస్కృతిని కాపాడుకుంటూ, అందరం కలిసికట్టుగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని సిద్దార్థ పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తుందని, గతంలో చేపట్టిన సంక్షేమ పథకాలే ఇందుకు నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## మనసులను దగ్గర చేసే
# గులాబీ దినోత్సవం
### ఫిబ్రవరి 7... గులాబీ దినోత్సవం

ఫిబ్రవరి 7న జరుపుకునే గులాబీ దినోత్సవం ఆధునిక ప్రపంచంలో ప్రేమ, స్నేహం, గౌరవం, కృతజ్ఞత వంటి మానవీయ భావాల వ్యక్తీకరణకు ప్రతీకగా నిలిచిన ఒక ప్రత్యేక దినంగా మారింది. సాధారణంగా "రోజ్ డే"గా పిలువబడే ఈ రోజు వాలెంటైన్స్ వారానికి ఆరంభ సూచికగా పరిగణించ బడినా, దాని అంతరార్థం కేవలం ప్రేమికుల పరిమిత ప్రపంచంలోనే కాదు; సమాజంలోని అన్ని సంబంధాలకు సున్నితమైన భావాలను తెలియజేసే ఒక సాంస్కృతిక వేదికగా విస్తరించింది. మాటల్లో చెప్పలేని అనుభూతులను ఒక చిన్న పువ్వు ద్వారా వ్యక్తపరచడం అనేది మానవ నాగరికతలో వేల ఏళ్లుగా కొనసాగుతున్న సాంప్రదాయం. ఆ పరంపరకి ఆధునిక రూపమే గులాబీ దినోత్సవం.

గులాబీ పువ్వు చరిత్ర మానవ నాగరికత చరిత్రతో సమాంతరంగా సాగింది. ప్రాచీన గ్రీకు, రోమన్ నాగరికతల్లో గులాబీ ప్రేమ, అందం, జీవశక్తి, పవిత్రతకు ప్రతీకగా భావించబడింది. గ్రీకు పురాణాల్లో ప్రేమ దేవత అఫ్రొడైటీతో గులాబీకి ఉన్న అనుబంధం దానికి ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, భావోద్వేగ విలువను తెచ్చిపెట్టింది. రోమన్లు గులాబీని రహస్యాల సంకేతంగా కూడా భావించేవారు; అందుకే "సబ్ రోసా" అనే పదప్రయోగం రహస్య సంభాషణకు సూచికగా నిలిచింది. భారతీయ సంస్కృతిలో గులాబీ ఆతిథ్యం, సౌందర్యం, సానుభూతికి చిహ్నంగా మారింది. ఆలయాల అలంకరణ లోనూ, శుభకార్యాల్లోనూ, సాహిత్యంలోనూ గులాబీ స్థానం ప్రత్యేకం. సంస్కృత, తెలుగు సాహిత్యాల్లో గులాబీ సుగంధం ప్రేమానురాగాలకు రూపకంగా తరచూ వినిపిస్తుంది.

విక్టోరియన్ యుగంలో పాశ్చాత్య సమాజంలో పువ్వుల ద్వారా భావాలను తెలియజేసే ఒక ప్రత్యేక సంస్కృతి ఏర్పడింది. దీనిని "ఫ్లోరియోగ్రఫీ" అని పిలిచేవారు. ప్రతి పువ్వుకీ, ప్రతి రంగుకీ ప్రత్యేకమైన అర్థాన్ని కేటాయించి భావ వ్యక్తీకరణకు వినియోగించేవారు. ఈ నేపథ్యం ఆధునిక రోజ్ డే సంస్కృతికి పునాది వేసింది. కాలక్రమేణా ప్రపంచీకరణ ప్రభావంతో ఈ సంస్కృతి ప్రపంచ దేశాలకు వ్యాపించింది. ముఖ్యంగా పట్టణీకరణ, మీడియా ప్రభావం, యువత సంస్కృతిలో వచ్చిన మార్పులతో ఫిబ్రవరి 7 గులాబీ దినోత్సవం ఒక సామాజిక వేడుకగా రూపాంతరం చెందింది.

గులాబీ పువ్వుల రంగులకు ఉన్న సంకేతార్థం ఈ దినోత్సవానికి ప్రత్యేకమైన భావ పరిమళాన్ని అందిస్తుంది. ఎరుపు గులాబీ గాఢమైన ప్రేమకు ప్రతీకగా నిలిస్తే, పసుపు గులాబీ స్నేహం, ఆనందం, ఆప్యాయతను సూచిస్తుంది. తెలుపు గులాబీ పవిత్రత, నిష్కపటతకు సంకేతం. పింక్ గులాబీ గౌరవం, కృతజ్ఞతను తెలియజేస్తుంది. నారింజ రంగు గులాబీ ఉత్సాహం, ఆశయాలను సూచిస్తుంది. ఇలా ప్రతి రంగు ఒక భావోద్వేగ భాషగా పనిచేస్తూ మానవ సంబంధాల వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తుంది. ఒక చిన్న పువ్వు ద్వారా సంక్లిష్టమైన భావాలను వ్యక్తపరచగల సామర్థ్యం ఈ సంస్కృతికి మూల బలం.

సామాజిక కోణంలో గులాబీ దినోత్సవం యువతలో భావ వ్యక్తీకరణకు ఒక ముఖ్య వేదికగా మారింది. వేగవంతమైన జీవనశైలిలో మానవ సంబంధాలు యాంత్రికతకు లోనవుతున్న ఈ కాలంలో, ఒక చిన్న గుర్తింపుగా గులాబీ ఇవ్వడం ద్వారా మనసుల మధ్య దూరాన్ని తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. కళాశాలలు, కార్యాలయాలు, సామాజిక వేదికల్లో ఈ రోజు పరస్పర గౌరవం, స్నేహాన్ని పంచుకునే సందర్భంగా మారింది. కుటుంబ సభ్యులకు, గురువులకు, సహచరులకు గులాబీ అందించడం ద్వారా కృతజ్ఞతను తెలియజేసే సంస్కృతి కూడా పెరుగుతోంది.

ఆర్థిక దృక్పథంలో చూస్తే గులాబీ దినోత్సవం పుష్ప పరిశ్రమకు ఒక కీలక కాలం. ప్రపంచవ్యాప్తంగా వాలెంటైన్స్ వారంలో పుష్పాల విక్రయాలు గణనీయంగా పెరుగుతాయి. భారతదేశంలో కూడా పుష్పోత్పత్తి, సరఫరా, రిటైల్ రంగాలకు ఇది అదనపు ఆదాయాన్ని తెస్తుంది. ఉద్యానవన రంగం, ఈ-కామర్స్ వేదికలు, గిఫ్ట్ పరిశ్రమ ఈ కాలంలో చురుకుదనాన్ని ప్రదర్శిస్తాయి. ఒక సాంస్కృతిక వేడుక ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తుందో దీనివల్ల స్పష్టమవుతుంది.

అయితే ఈ దినోత్సవంపై విమర్శాత్మక దృక్కోణాలు కూడా ఉన్నాయి. కొందరు దీనిని పాశ్చాత్య వాణిజ్య సంస్కృతికి చెందినదిగా భావిస్తూ భావోద్వేగాల వాణిజ్యీకరణగా అభివర్ణిస్తారు. ప్రేమను ఒక నిర్దిష్ట రోజుకు పరిమితం చేయడం అవసరమా అనే ప్రశ్నలు కూడా లేవనెత్త బడుతున్నాయి. కానీ మరో కోణంలో చూస్తే, ఈ రోజు భావాలను గుర్తుచేసే ఒక ప్రతీక మాత్రమే; ప్రేమ, స్నేహం వంటి విలువలు నిత్యజీవితంలో కొనసాగాల్సినవే. గులాబీ దినోత్సవం ఆ విలువలను సంబరంగా గుర్తుచేసే ఒక సందర్భం.

సాంస్కృతికంగా గులాబీ దినోత్సవం ఆధునిక భారత సమాజంలో ఒక ఆసక్తికర పరిణామాన్ని సూచిస్తుంది. సంప్రదాయ విలువలు, ఆధునిక భావ వ్యక్తీకరణ మధ్య సమతుల్యతను ఇది ప్రతిబింబిస్తుంది. భారతీయ సంస్కృతిలో పుష్పాలకు ఉన్న ఆధ్యాత్మిక, సాంప్రదాయ ప్రాధాన్యం ఆధునిక ప్రేమ సంస్కృతితో కలిసిపోతూ ఒక కొత్త సామాజిక రూపాన్ని సృష్టించింది. గులాబీ పువ్వు దేవాలయాల్లో పూజా పుష్పంగా ఉంటూనే, వ్యక్తిగత భావాల ప్రతీకగా కూడా నిలుస్తోంది.సాహిత్యం, కళల్లో గులాబీ ప్రతీకాత్మక ప్రాధాన్యం విశేషమైనది.

# యూరియా యాప్ రైతులకు తలనొప్పి!

**-యాప్ లోపాలతో యూరియా కోసం రైతుల అవస్థలు**

**-సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన యూరియా పంపిణీ**

**-యాప్ వల్ల ఎరువుల కోసం రైతుల నిరీక్షణ**

**-యూరియా యాప్ పై రైతుల ఆవేదన**



కోదాడ(నినాదం):

ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా యాప్ రైతులకు తలనొప్పిగా మారింది. యాప్‌లో సాంకేతిక లోపాలు, నెట్‌వర్క్ సమస్యలు, ఓటీపీ రాకపోవడం వంటి కారణాలతో రైతులు యూరియా పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పంటల సాగు కీలక దశలో ఉండగా యూరియా కోసం డీలర్ షాపుల చుట్టూ రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. యాప్‌లో వివరాలు సరిగా లోడ్ కాకపోవడంతో కొందరికి యూరియా ఇవ్వలేమని డీలర్లు చెబుతున్నారు.ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో స్మార్ట్‌ఫోన్ వినియోగం, ఇంటర్నెట్ అవగాహన లేకపోవడం రైతులకు మరింత భారంగా మారుతోంది. "యాప్ అవసరమే కానీ, ఇలాంటి ఇబ్బందులు లేకుండా సరళమైన విధానం తీసుకురావాలి" అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యూరియా పంపిణీలో యాప్ కారణంగా జాప్యం జరుగుతుండటంతో, ప్రభుత్వం తక్షణమే సాంకేతిక లోపాలను సరిదిద్ది రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అనంతగిరి మండలంలో పలు పిఎసిఎస్లలో స్టాక్ పెట్టేముందు సిబ్బంది తాము అనుకూలంగా ఉన్న వ్యక్తులకు రైతులకు ముందస్తు సమాచారం ఇస్తున్నారని దీనివల్ల మిగతా రైతులకు యూరియా కట్టలు అందటం లేదని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి... ఇదే విషయమై సంబంధిత అధికారులను వివరణ అడగగా... ముందస్తు సమాచారం విషయం రైతులెవరు తమ దృష్టికి తీసుకురాలేదని ఒకవేళ అలా తీసుకువస్తే తప్పనిసరిగా సంబంధిత పిఎస్సిఎస్ మీద శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**యూరియా యాప్ విధానం రద్దు చేయాలి**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి...**

ప్రభుత్వం అమలు చేస్తున్న యూరియా యాప్ విధానం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు. యాప్ పేరుతో యూరియా పంపిణీలో గందరగోళం నెలకొందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యల వల్ల రైతులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందన్నారు.చాలా మంది రైతులకు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం, నెట్‌వర్క్ సమస్యలు ఉండటంతో యాప్ విధానం పూర్తిగా విఫలమైందని తెలిపారు. యూరియా సకాలంలో అందక పంటలు నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

## 10 వార్డు అభ్యర్థి ప్రచారం జోరు

### హరీష్ రావు సభకు బయలుదేరిన 10 వ వార్డ్ బిఆర్ఎస్ కార్యకర్తలు



**చెన్నూర్ ఫిబ్రవరి 06 (నినాదం)**
10 వ వార్డు ప్రచారంలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా రుద్ర బట్ల సుశీల సంతోష్ బరిలో నిలిచిరు శుక్రవారం వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు ప్రచారంలో ఆయనకు వార్డు ప్రజలతో మంచి స్పందన వస్తుంది అని తెలిపారు అనంతరం వార్డు వాసులతో కేతనపల్లిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ హరీష్ రావు సభకు వెళ్లే వాహనాలకు బిఆర్ఎస్ జండా ఊపి పెద్ద ఎత్తున 30 వాహనాలతో వార్డు ప్రజలతో బయలు దేరారూ పదవ అవార్డు అభ్యర్థి రుద్రభట్ల సుశీల సంతోష్ తో కలిసి వార్డు ప్రజలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున క్యాతన్ పెల్లికు తరలి వెళ్లారు.

### బీజేపీ ఎలక్షన్ ఇంచార్జీ త్రిలోక్ ఆధ్వర్యంలో
## 17వ వార్డులో ప్రచారం



**చెన్నూర్ ఫిబ్రవరి 06 (నినాదం)** చెన్నూరు మున్సిపాలిటీ లోని 17వ వార్డు బీజేపీ అభ్యర్థి షఫీ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీజేపీ ఎలక్షన్ ఇంచార్జీ త్రిలోక్..జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్.. జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# భారత జలాంతర్గాములు

భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతోసహ యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం.ఐ.ఎన్.ఎస్. షల్కి ...1992 ఫిబ్రవరి 7న నౌకా దళంలో చేరిన రోజు, ఈ సందర్భంలో..భారతీయ నౌకా దళంలోని మన జలాంతర్గాములు గురించి...భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలిగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010-2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది.భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు.నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో




జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ- సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు.భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు - వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...

ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జన వరి,1987,
ఐ.ఎన్.ఎస్. షల్కి ...07 ఫిబ్రవరి 1992,
ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986,
ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994,
ఐ.ఎన్.ఎస్. సింధువీర్...11 జూన్ 1988,
ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000,
ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974,
ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986,
ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987,
ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988,
ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986,
ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989,
ఐ.ఎన్.ఎస్. సింధు విజయ్...17డిసెంబర్1990,
ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్1988,
ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997,

ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది.

ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక. ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి...ఐఎన్ఎస్ అరిహంత్ ...న్యూక్లియర్ సబ్‌మెరైన్.

న్యూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి.విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి న్యూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది.చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి.ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ముల పొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.


**-రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...**
**9440595494**